బీఆర్‌ఎస్‌నే గెలిపించాలి

- జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

వాకర్స్‌ను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 28: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని, పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలను కోరారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియం, ఎస్‌కేఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్, రోటరీ పార్క్, ధరూర్ క్యాంప్‌లో ఆదివారం ఆయన వాకర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, యువకులను కలిశారు. కారు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని కోరారు. మినీ స్టేడియంలో ఓపెన్ జిమ్, ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో యువకులతో కలిసి సంజయ్‌కుమార్ క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రూ.1000 కోట్లతో జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి చేశామని, ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు చేశామని, మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేశామన్నారు. మినీ స్టేడియంలో ఓపెన్ జిమ్, రన్నింగ్ ట్రాక్ సైతం ఏర్పాటు చేశామని, ప్రజలకు ఉపయోగంగా మారిందన్నారు. జగిత్యాల నలువైపులా పార్కులను అభివృద్ధి చేశామని, 18 చోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటుతో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలందుతున్నట్లు తెలిపారు. జగిత్యాలలో ఆలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, బీఆర్‌ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'కొప్పుల' గెలుపు ఖాయం

- కాంగ్రెస్ మోసాన్ని గడపగడపకూ చేరవేయాలి
- బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- బీఆర్‌ఎస్ ధర్మపురి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్‌సింగ్

మాట్లాడుతున్న ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్‌సింగ్

వెల్గటూర్, ఏప్రిల్ 28: కార్మిక నాయకుడు, పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖరారైందని పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వెల్గటూర్, ఎండపల్లి మండలాల ముఖ్య కార్యకర్తలతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక, కర్షక నాయకుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపు ఖాయమైందని, మెజార్టీ కోసం ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే.. ఈ నాలుగు నెలల పాలనలో కాంగ్రెస్ చేసిన మోసాలను గడపగడపకూ చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, ఎంపీపీ కునమల్ల లక్ష్మి, నాయకులు గాజుల మల్లేశం, పత్తిపాక వెంకటేశ్, ఏలేటి కృష్ణారెడ్డి, గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, ఏలేటి చంద్రారెడ్డి, జూపాక కుమార్, రియాజ్, పోడెటి రవి, బిడారి తిరుపతి, నైనాల అజయ్, కుమ్మరి వెంకటేశ్, మాదాసు సత్తయ్య, చింతల తిరుపతి, గంగుల నగేశ్, అల్లె వెంకటేశ్, ఇప్పల రాజ్‌కుమార్, కొప్పుల సురేశ్, కుశనపల్లి రవి, గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కోడి గంగయ్య, హరీశ్, తిరుపతి, జాని, రాములు, వెంకటేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

కథలాపూర్, ఏప్రిల్ 28: తాండ్ర్యాల గ్రామంలోని విజయ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రఘుపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన వలసజీవి మృతదేహం

మహ్మద్ నబీ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 28: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ నబీ (46) ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లాడు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ నెల క్రితం మృతి చెందాడు. గల్ఫ్ కార్మికులు ఐక్యవేదిక సహకారంతో మృతదేహం హైదరాబాద్‌లోని విమానాశ్రయం చేరగా ఎన్ఆర్ఐ బృందం సభ్యులు ఉచితంగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. మృతదేహం ఆదివారం ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

ఇసుక వాహనాల పట్టివేత

కథలాపూర్, ఏప్రిల్ 28: మండలం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు వాహనాలను ఆదివారం పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. కథలాపూర్ నుంచి కోరుట్ల వైపు ఇసుకతో వెళ్తున్న లారీ, ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నియామకం

మారుతీనగర్, ఏప్రిల్ 28: బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి గ్రామానికి చెందిన బందిల అశోక్‌ను నియమించినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి శంకర్ ఆదివారం తెలిపారు. అశోక్ నియామకంపై పలువురు బీసీ, యువజన సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

కోరుట్ల, ఏప్రిల్ 28: పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధి కోసం పలువురు దాతలు ఆదివారం విరాళాలు అందజేశారు. ఈసందర్భంగా సంకల్ప్ కన్‌స్ట్రక్షన్ నిర్వాహకుడు రాకేశ్ రూ. 1,11,116, శ్రీధర్ రూ. 51,116, తులసీ కృష్ణ, రూ. 25 వేలు, కేదార్ రూ. 25,116 అందించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి రమేశ్, సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- జగిత్యాల రూరల్ మండలంలో బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం

తిమ్మాపూర్‌లో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 28: జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట, తిమ్మాపూర్, ధర్మారం గ్రామాల్లో ఆదివారం నిజామాబాద్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ హయాంలో జగిత్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని ఆదరించాలని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తేనే పార్లమెంట్‌లో మన సమస్యలపై పోరాటం చేసి సాధించుకోవచ్చని తెలిపారు. అనంతరం కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో ఉచితంగా సీటు సాధించిన ధర్మారం గ్రామానికి చెందిన కావ్యను ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ అభినందించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బాల ముకుందం, నాయకులు బోనగిరి నారాయణ, నక్కల రవీందర్ రెడ్డి, హరీశ్, సాగర్, ఆదిరెడ్డి, సతీశ్, రాజు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న రేగుంట-ఇటిక్యాల వంతెన

ఆదమరిస్తే.. అంతే..!

- ప్రమాదకరంగా రేగుంట-ఇటిక్యాల వంతెన

మల్లాపూర్ మండలం రేగుంట, రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామాల మధ్య గల వంతెన ప్రమాదకరంగా మారింది. భారీ వర్షాలకు వంతెన పూర్తిగా దెబ్బతినడంతో పాటు రెండు వైపులా అమర్చిన ఇనుప రేలింగ్ ధ్వంసమైంది. వంతెనపై నుంచి వాహనదారులు బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు. కనీసం వంతెనకు రెండు వైపులా ఎలాంటి ప్రమాద సూచికలు, బోర్డులు సైతం ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెనకు ఇరువైపులా రేలింగ్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

-మల్లాపూర్, ఏప్రిల్ 28

గురువులతో పూర్వ విద్యార్థులు

'పది' విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

జగిత్యాల, ఏప్రిల్ 28: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మిత్రులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సత్కారం

పదవీ విరమణ చేసిన ఉద్యోగిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 28: కొడిమ్యాల మండలం కోనాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పైడిపల్లి సత్యనారాయణ రావు, మెట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్ రాజన్న ఉద్యోగ విరమణ పొందగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ధరూర్ క్యాంప్‌లోని గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ హాజరై సత్యనారాయణ రావు, రాజన్నకు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి కొత్త ప్రభాకర్, ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, కోశాధికారి కమటాల సునీల్, ఆర్గనైజర్ సెక్రటరీలు గాలిపెల్లి విట్టల్, లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రాజేశ్, గంగాధర్ గౌడ్, మల్లారెడ్డి, బోయినపల్లి ఆనందరావు, వేణురావు, వేణుగోపాల్ రావు, భాస్కర్‌రావు, ప్రకాశ్, నాగిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఓంకార్, ప్రవీణ్, న్యాయవాది వెంకటేశ్వరరావు, గంగాధర్, లెక్చరర్ వేణు, పాత వేణు, గుర్రం శ్రీనివాస్, అంజయ్య, లింగారెడ్డి, శేఖర్ రావు, ప్రసాద్ రావు, సుధాకర్ రావు, సంతోష్, శ్రీనివాస్, లచ్చన్న, ఆనందరావు, సుధాకర్, సుమన్, శేఖర్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం

కొడిమ్యాలలో ప్లకార్డులతో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొడిమ్యాల, ఏప్రిల్ 28: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం కరీంనగర్ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. నర్సింహులపల్లిలో హిమ్మత్‌రావుపేట మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు మాజీ సర్పంచ్ ఏగుర్ల తిరుపతి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొప్పులకు మద్దతుగా కూతురు ప్రచారం

ప్రచారం చేస్తున్న ఈశ్వర్ కూతురు నందిని, బీఆర్‌ఎస్ నాయకులు

పెగడపల్లి, ఏప్రిల్ 28: పెగడపల్లి మండలం నర్సింహునిపేట గ్రామంలో పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఆయన కూతురు నందిని పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, మంత్రిగా కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎల్లాపూర్‌లో నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో నందిని పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, నారెడ్డి రాజిరెడ్డి, కోరుకంటి రాజేశ్వర్‌రావు, బాబుస్వామి, కరుణాకర్ రావు, స్వామి, కనకయ్య, నర్సింహరెడ్డి, తిరుపతినాయక్, రాజశేఖర్, సత్యనారాయణరెడ్డి, ఆనందం, వెంకటేశం, గంగాధర్‌గౌడ్, రాజేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మేడిపల్లి, ఏప్రిల్ 28: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నర్సయ్య కూతురు శ్వేత కిడ్నీ సమస్యతో బాధపడుతున్నది. చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న అద్నాన్ కార్ వాష్ కంపెనీ దుబాయ్ సభ్యులు స్పందించి ఆదివారం రూ. 15 వేలు అందజేశారు. దాతలను గ్రామస్తులు అభినందించారు.

శ్వేతకు నగదు అందజేస్తున్న అద్నాన్ కార్ వాష్ కంపెనీ దుబాయ్ సభ్యులు

క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు స్పందన

కోరుట్ల, ఏప్రిల్ 28: పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు మంచి స్పందన వచ్చింది. 92 మంది విద్యార్థులు హాజరు కాగా, 30 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్‌కుమార్, విద్యార్థులు, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కోరుట్ల, ఏప్రిల్ 28: పట్టణంలోని పోచమ్మ వీధిలో ఆదివారం జిల్లా పౌర సంబంధాల అధికారి బీమ్‌కుమార్ ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఓటు హక్కు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాకారులు మహిపాల్, రాజేందర్, ప్రవీణ్, అశోక్, రమేశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను సత్వరమే కొనుగోలు చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 28 : ఉమ్మడి జిల్లాలో మిగిలి ఉన్న కోట్లాది రూపాయల చేనేత వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే కొనుగోలు చేయాలని చేనేత పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్ జనార్దన్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని జ్యోతినగర్‌లో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో 'నేతన్నల ఆత్మహత్యలు-నివారణ' అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అటు నిల్వ వస్త్రాలు కొనుగోలు చేయక, ఇటు నేతన్నలకు రాయితీలు విడుదల చేయకపోవడంతో తెచ్చిన అప్పులు తడిసి మోపెడై, వాటిని చెల్లించలేని పరిస్థితుల్లో నేతన్నలు ఆత్మహత్యల బాట పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సమితి సభ్యులు దూడం నాగభూషణం, చింతకింది రమేశ్, లక్ష్మీనారాయణ, పద్మపీఠం అవార్డు గ్రహీత భాస్కర్, ఇప్పకాయల సంతోష్, కోట మహేశ్‌కుమార్‌తో పాటు పలు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నివేశ్ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 28: వారం క్రితం అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో హుజూరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు ముక్కా కృష్ణమూర్తి మనుమడు డాక్టర్ నవీన్-స్వాతి కుమారుడు ముక్కా నివేశ్(20) అనే ఇంజినీరింగ్ విద్యార్థి మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం తెల్లవారు జామున నివేశ్ మృతదేహం రాగా, దహన సంస్కార అంతిమ యాత్రలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎంపీపీ ఇరుమల్ల రాణీసురేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత వీ రవీందర్‌రావు ఉన్నారు.

క్లుప్తత, గుప్తత, గాఢత కలిగినదే కవిత్వం

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 28 : కవిత్వం ఏ రూపంలో ఉన్నా, అది క్లుప్తత, గుప్తత, గాఢతతో పాటు సామాజిక హితాన్ని కలిగి ఉండాలని ప్రముఖ కవి, సినీ గేయ రచయిత, నంది పురస్కార గ్రహీత సాధనాల వేంకటస్వామి నాయుడు పేర్కొన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ద్వారా ప్రచురితమైన 94వ పుస్తకం నగనూరి రాజన్న రచించిన 'శ్రీపద మంజీరాలు శ్రీపదాల' సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన వేంకటస్వామి నాయుడు పుస్తకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. అనంతరం శ్రీ పదాలు రూపకర్త అనుశ్రీ గౌరోజు మాట్లాడుతూ, శ్రీపదాలు సాహిత్య ప్రక్రియను రూపొందించినది తానే అయినా, దానిని అనేక మంది కవులు సొంతం చేసుకొని మరింత ముందుకు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేవీ రాజు, గంప ఉమాపతి, స్తంభంకాడి గంగాధర్, బొమ్మకంటి కిషన్, వేల్పుల కృష్ణారావు, ఉషశ్రీ వెగ్గలం, ఆది విజయలక్ష్మి, నాగవేణి, మాధవి, దార స్నేహలత, కొంటికర్ల లలిత, నీలగిరి అనిత, బుర్ర విజయలక్ష్మి నాగరాజ్, సంపత్ కుమార్, జితేందర్ రావు, శంకర్ లింగం, కుమార్, మఠం సాంబమూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

విద్యానగర్, ఏప్రిల్ 28: ఇటీవల యూపీఎస్సీ ఫలితాల్లో ఆల్ ఇండియా 739 ర్యాంక్ సాధించిన కొలనుపాక గీతా, జయశంకర్ ప్రసాద్(అనిల్ పటేల్) దంపతుల కుమార్తె సహనను ఆదివారం రాంనగర్ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు శ్రీరామ్ నారాయణ, జుట్టు మల్లేశం, టేల పర్శరామ్, బోనాల నర్సయ్య, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, లింగారావు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో ఉద్యోగమేళాకు స్పందన

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 28 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు మంచి స్పందన వచ్చిందని కళాశాల కరస్పాండెంట్ వీ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో మెడికో హెల్త్‌కేర్ సొల్యూషన్స్ కంపెనీ సంస్థ బాధ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించగా, సుమారు 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ఇందులో 14 మంది ట్రైనీ ఇన్ రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్ ప్రాసెస్ అసోసియేట్స్‌గా ఎంపికైనట్లు కరస్పాండెంట్ వెల్లడించారు. అనంతరం విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమాలు కంపెనీ ప్రతినిధులు సచిన్, అభిలాష్, నవీన్ రెడ్డి, ఇందర్ దీప్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

తిప్పన్నపేట కొనుగోలు కేంద్రంలో ధాన్యం వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 28: జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసినట్లు అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట, గోపాల్‌రావుపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ధాన్యం కొనుగోళ్ల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 426 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఆరు లక్షల యాభై ఐదు వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా సెంటర్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రైతులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు బాగా ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వర్ రావు, ఏపీఎం గంగాధర్, వీవోఏలు, కమిటీ సభ్యులు, రైతులు, కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ఎమ్మెల్యే ప్రార్థనలు

చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల, ఏప్రిల్ 28: జగిత్యాలలోని మిషన్ కాంపౌండ్ సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం ప్రార్థనలు నిర్వహించగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ధరూర్ క్యాంపులోని క్రైస్ట్ చర్చి, గోవింద్‌పల్లిలోని ఏసురక్తం చర్చి, టీఆర్‌నగర్‌లోని చర్చిలో ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే వెంట మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు రాజేశ్, ప్రేమలత సత్యం, శ్రీలత రామ్మోహన్ రావు, కూసరి అనిల్, కోఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, నాయకులు శంకర్, మహేశ్, విద్యాసాగర్, గిరి, శరత్‌రావు, నగేశ్, కూతురు శేఖర్, ఆరిఫ్, రవి, నిరంజన్, ప్రతాప్, పుల్లయ్య, రవిశంకర్, శేఖర్, బూసి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

హౌసింగ్‌బోర్డుకాలనీ, ఏప్రిల్ 28: ఆరోగ్య మిత్ర ఆంజనేయులు గతేడాది మృతి చెందగా, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర యూనియన్ బాధ్యులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. ఈ నెల 24న ఆంజనేయులు పెద్ద కూతురు వివాహం సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసి రూ.30 వేల సాయం అందజేశారు.